క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శ్రీ పాండురంగ భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం మార్కండేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భోగ విష్ణు, నర్సింహ, భారత వెంకటేష్, నాగేశ్వర్, శ్రీనాథ్, యాదగిరి, బాలయ్య, భారత గిరివాసు, గుర్రం కృష్ణ, బాలకృష్ణ, రుద్ర అంజనేయులు, ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): మోటకొండూరు మండల కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిలా ఉపాధ్యక్షుడు కూరెల్ల మత్స్యగిరి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మహా సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాలు, హరిశ్చంద్ర, వెంకటేశం, దయాకర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మోటకొండూరు మండల కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరేటి రాములు, ఎండీ.ఇమ్రాన్ కోరారు. మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో జిల్లా మహా సభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్, మల్లేష్, రాజప్ప, జహంగీర్, జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

నేడు బైక్ ర్యాలీ

భువనగిరిటౌన్ : అంబేద్కర్ జయంతి పరుష్కరించుకుని సోమవారం నిర్వహించనున్న జై భీమ్ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు షేక్ మజహార్ పాషా పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ స్టికర్‌లను అతికించారు. కార్యక్రమంలో షరీఫ్, షేక్ మీరా, ఎండీ అంజాద్, ఎండీ రహీం, ఎండీ అమీర్, అలీ ఎండీ, కామ్రాన్ మాలిక్, రేజువాన్ మాలిక్ ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ ఈదమ్మదే వి, వడియాలుసీతాలు దేవి దేవాలయ నిర్మాణ కమి టీని ఆదివారం రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు చే రాల నర్సింహ, గౌరవ అధ్యక్షుడు ఇబ్రహీంపట్నం అంజయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేరాల లింగయ్య, గౌరవ సలహాదారులుగా చేరాల ప్రకాశ్, ఇబ్రహీంపట్నం రమేశ్, ఉపాధ్యక్షులుగా చేరాల భీమరాజు, రామచర్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా సైదుగాని లింగస్వామి, సహాయకార్యదర్శులుగా చేరాల కిరణ్, మహేందర్, కోశాధికారిగా గోరుకంటి నర్సింహ, సభ్యులుగా పాండు, శ్రీకాంత్, ప్రేమ్‌కుమార్, సంజీవ, అశోక్, శివ, చేరాల నిఖిల్, చేరాల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చేరాల లింగస్వామి, సత్యనారాయణ, గోరుకంటి బాలయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన

ఆలేరురూరల్ : మున్సిపల్ కార్యాలయాన్ని ఆదివారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శామ్ సుందర్ సందర్శించారు. రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, బాలకుమార్, సంధ్య, లావణ్య ఉన్నారు.

దరఖాస్తు గడువు పొడిగించాలి

మోత్కూరు : రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువును పొడిగించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. యువ వికాసం దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్వర్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడి ఇబ్బందులు ఎదురవుతున్నాయని దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు. సమావేశంలో శివార్ల శ్రీనివాస్, మర్రి ఆనందం, రవి పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం

భువనగిరిటౌన్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం పిన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శెట్టి బాలయ్య, ఉపాధ్యక్షుడిగా మంచికటి వెంకటేష్, కార్యదర్శిగా చిన్నపరెడ్డి నరేందర్ రెడ్డి, కోశాధికారిగా కిందాడి కృష్ణారెడ్డి, సహాయ కార్యదర్శిలుగా బజరంగ్ ప్రసాద్, ఆకుల రమేష్, పిన్నప్పు మోహన్ రెడ్డిని ఎన్నుకున్నారు. సమావేశంలో కార్యదర్శి బాలయ్య, నరసింహ రెడ్డి, పాండురంగ రెడ్డి, రామ్మోహన్ గుప్తా, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన పోలేపెల్లి రాము ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి సహకారంతో రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య, రాములు, నర్సింహ, వీరస్వామి, బాలకృష్ణ, బాల నర్సింహ, శంకరయ్య, జహంగీర్, స్వామి పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా రైతువేదికలు

- కొన్ని నెలలుగా నిలిచిన నిర్వహణ బిల్లులు
- కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు



అడ్డగూడూరు క్లస్టర్ రైతువేదిక

అడ్డగూడూరు : మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన రైతు వేదికలు అలంకారప్రాయంగా మారుతున్నాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ, చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భూసార పరీక్షలతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై రైతులకు అవగాహన కల్పించేందుకు గత ప్రభుత్వం పలు గ్రామాల్లో రైతు వేదికలను నిర్మించింది. ఇందులో భాగంగా మండలంలో మూడు రైతు వేదికలను నిర్మించారు. గట్టు సింగారం, చౌళ్లరామారం, అడ్డగూడూరులో రైతు వేదికలు నిర్మించారు. వేదికల్లో తాగునీటి సౌకర్యం, విద్యుత్ చార్జీలు, మరుగుదొడ్ల నిర్వహణకు నిధులు అవసరమవుతాయి. అయితే వీటి నిర్వహణకు కొన్ని నెలలుగా నిధులు విడుదల కాకపోవడంతో రైతు వేదికల్లో కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో కనీసం మంచినీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయకపోవడంతో వేదికలకు వచ్చే రైతులు అసౌకర్యానికి గురవుతున్నారు.

ఏఈఓలపై ఆర్థికభారం

రైతు వేదికల నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు అప్పగించింది. గతంలో నిర్వహణ కోసం ప్రతి నెల రూ.9వేలు విడుదల చేసేది. ఈ నిధులతో పారిశుద్ధ్య పనులు, విద్యుత్ బిల్లులు, స్టేషనరీతో పాటు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినప్పుడు వచ్చిన రైతులకు టీలు ,స్నాక్స్ ఏర్పాటు చేసుకునేందుకు ఈ నిధులను వాడుకునే వారు. అయితే ఈ నిధులను 31 నెలల నుంచి విడుదల చేయడం లేదు. దీంతో రైతు నిర్వహణ భారమంతా ఏఈఓలపై పడుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు వేదికల బిల్లులు విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

రైతు వేదికల్లో కనీస వసతులు లేవు



“ రైతు వేదికల్లో కనీస వసతులు లేవు. దీంతో వ్యవసాయ అధికారులు నిర్వహించే సమావేశాలకు వెళ్లినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైతు వేదికల నిర్వహణకు నిధులు విడుదల చేయాలి. రైతు వేదకల్లో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్నాం.

– బొమ్మగాని లక్ష్మయ్య, రైతు, లక్ష్మీదేవికాల్వ

ఇబ్బందులు పడుతున్నాం



“ రైతువేదికల నిర్వహణ కోసం ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధులు కొన్ని నెలల నుంచి నిలిచిపోయాయి. దీంతో రైతు వేదిక నిర్వహణ పెద్ద సమస్యగా మారింది. నిధులు విడుదల చేస్తే నిర్వహణ సులభంగా ఉంటుంది.

– పాండురంగచారి ఏఓ, అడ్డగూడూరు

వైభవంగా సీతారాముల కల్యాణ మహోత్సవం



కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల గ్రామంలోని రామాలయంలో ఆదివారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. పురోహితులు వట్టికోట హరిప్రసాదచార్యులు, హయగ్రీవచారి, వెంకటనరసింహ చార్యులు, సిద్దివెంకటాచార్యులు ఆధ్వర్యంలో కల్యాణాన్ని జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత-శోభన్‌రెడ్డి దంపతులు వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మోతె సోమిరెడ్డి , మాజీ సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, మాజీ వైఎస్ ఎంపీపీ భాషబోయిన పద్మపాపయ్య, గడ్డం అశోక్, గుండ బాలాజీ , కొత్తోజు యశ్వంత్‌కుమార్, మోతె యాదిరెడ్డి, మోతె శ్రీనాథ్‌రెడ్డి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

బొమ్మలరామారం : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లిఖా ర్జున స్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

30నుంచి బ్రహ్మోత్సవాలు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని శ్రీరామ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 30నుంచి ఆలయ వార్షిక బ్రహోత్సవాలను నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ గుండెగాని అయిలయ్య తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అఖిల పక్ష నాయకులతో ఆదిఆరం సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం, 1న హోమం, 2న రథోత్సవం, 3న బొడ్రాయికి అభిషేకాలు, గ్రామ దేవతలకు బోనాలు, 4న బొడ్రాయి, ఎల్లమ్మ, సాగుబాయి, మైసమ్మ దేవతలకు బోనాలు నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో ఆలయ పూజారి పానుగంటి బాల గంగాధర్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి



శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆత్మకూరు(ఎం): ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండల కేంద్రంలో శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ అడుగుజాడల్లో నేటి యువత నడుచుకోవాలన్నారు. అంతకు ముందు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శివాజీ యువజన మండలి అధ్యక్షుడు కొరె మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం పావని, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, శివాజి యువజన మండలి ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత, నాయకులు యాస లక్ష్మారెడ్డి, తడిసిన మల్లారెడ్డి, బీసు చందర్ గౌడ్, గజరాజు కాశీనాథ్, దొంతరబోయిన నవ్య, మారుపాక వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



రామన్నపేట : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ భిక్షంరెడ్డి

రామన్నపేట : కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని పీఏసీఎస్ చైర్మన్ సంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఇంద్రపాలనగరం, బోగారం, నిధానపల్లి, కొమ్మాయిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పెద్దగోని వెంకటేశం, నాగు ఆంజనేయులు, మంటి అక్కమ్మ, మాజీ ప్రజాప్రతినిధులు కూనూరు గోపాలు, గంపల రామచంద్రారెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి, పూస బాలనర్సింహ, వనం చంద్రశేఖర్, ఎండీ జమీరొద్దిన్, మద్దెపురి ఐలయ్య, కొండ శేఖర్, గోగు హరిప్రసాద్, పాదం సత్యనారాయణ, మల్లం మల్లేశం, చిన్నపాక ప్రభాకర్ పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలపై యాదవులు అవగాహన పెంచుకోవాలి

భువనగిరిటౌన్ : రాజకీయాలపై యాదవులు అవగాహన పెంచుకోవాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్, ఆర్‌టీఐ మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో న రాల నిర్మల వెంకటస్వామి, మల్లేష్ నరసింహ, తోటకూర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్‌కు జాతీయ సేవా రత్న పురస్కారం

ఆలేరురూరల్ : మండలంలోని సాయిగుడెం గ్రామానికి చెందిన గంగదారి సుధీర్‌కుమార్‌కు జాతీయ సేవా రత్న పురస్కారం లభించింది. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డు అందుకున్నారు. సామాజిక సేవలో విశిష్ట సేవలు అందించినందుకు గాను అవార్డు లభించిదని ఆయన తెలిపారు. అవార్డు అందుకున్న సుధీర్‌కుమార్‌ను పలువురు అభినందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వలిగొండ : ఆత్మీయ సమ్మేళనంలో ప్రగతి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



వలిగొండ : దుప్పెల్లి ప్రభుత్వ పాఠశాలలో..



రామన్నపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

వలిగొండ : మండలంలోని దుప్పెల్లి ప్రభుత్వ పాఠశాల 2004- 05 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన ఆనాటి గురువులను సన్మానించారు. అదే విధంగా ఆరూర్ ప్రభుత్వ పాఠశాల 2007-08 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు మండలంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మి నర్సింహ స్వామీ ఆలయం సమీపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సుక్క గణేష్, మల్లేశం, బోళ్ల కృష్ణ, మత్స్యగిరి, అశోక్, బత్తిని సతీష్, మహేష్, ఉమా, నవనీత పాల్గొన్నారు.

ప్రగతి ఉన్నత పాఠశాలలో..

మండల కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో 2001- 02 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట శ్రీహిందూ జూనియర్ కళాశాల 2009-11 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కర్‌రావు లెక్చరర్లు దేవేందర్‌రావు, వెంకటేష్, సయ్యద్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాచలం, సత్తిరెడ్డి, సత్యనారాయణ, సోమాచారి పాల్గొన్నారు.



గుండాల : సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి



భువనగిరిటౌన్ : అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్ : లింగోజిగూడెంలో వీధులను శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్ : అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నుంచి స్థానిక అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ తాడూరు శ్రీనివాస్, మేడి కోటేష్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పడమటి జగన్ మోహన్‌రెడ్డి, సుర్వి శ్రీనివాస్, మాయ దశరథ, పట్నం కపిల్, రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీశైలం, ఎర్రవెల్లి నాగరాజు, కసుకుంట్ల రమేష్, రాము, ఎరుపుల శివ, దాసరి స్వామి, మంగు నరసింహారావు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): బీజేపీ చేపట్టిన గావ్ చలో-బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మండలంలోని కూరెల్ల గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆదివారం పాలతో శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెల్ల రమేష్, నాయకులు సూదగాని శ్రీహరి గౌడ్, గజెల్లి మధు, కందుల సంతోష్, రాజు, భిక్షం పాల్గొన్నారు.

మోత్కూరు : బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన మహనీయుల విగ్రహాల శుద్ధీకరణ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని పాలడుగు గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలను ఆదివారం బీజేపీ నాయకులు శుభ్రపరిచారు. అనంతరం పార్టీ జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ మండల, పట్టణ అధ్యక్షుడు గూడె మధుసూదన్ యాదవ్, చాడ మంజుల, నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, సజ్జనం మనోహర్, మరాటి విజయలక్ష్మి, సోమేశ్వరి, బీసు మధు, కందుకూరి ప్రకాష్, బరిగెల రామనర్సింహ, బరిగెల పుల్లయ్య, టంగుటూరి వెంకన్న, రాదారి మల్లేష్, ధనలక్ష్మి, చేకూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. గావ్ చలో.. బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో ఆదివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కలన, మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, నాయకులు ఊదరి రంగయ్య, ఎడ్ల మహేశ్వర్‌రెడ్డి, పల్లె వెంకట్‌రెడ్డి,బండారు మహేందర్‌రెడ్డి, పర్నె అంజిరెడ్డి, నర్సింహ, భాస్కర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలి



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభల నిర్వాహణ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడేందుకు యువత నడుం బిగించాలన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి మహాసభలు నాంది కావాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మున్సిపల్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు పేరబోయిన పెంటయ్య, బంగారు, గోపగాని రాజు, రాయగిరి బాలకిషన్, ఎండీ నయీమ్, మొగుళ్ల శేఖర్ రెడ్డి, వెంకటేష్, సాయి కుమార్, బెల్లి శ్రీకాంత్, బోలగాని అశోక్, మారోజు నరసింహ చారి పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కొంతం శ్రీనివాస్, కంచి రవి కుమార్లు, గుజ్జ బాలయ్య, దొడ్డి రవి, కంచిగట్ల వెంకన్న, వెంకటేశ్వర్లు, శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట యూనియన్ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ సిలువేరు అనిల్‌కుమార్ ఆదివారం యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కుమారస్వామి కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, నాయకులు

భువనగిరిటౌన్ : మహనీయుల జయంతి ఉత్సవాలను పరిష్కరించుకుని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని భాగాయత్ హైస్కూల్ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ భువనగిరి పట్టణ చైర్మన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తొంట సత్యనారాయణ, రాష్ట్ర ముఖ్య సలహాదారులు బండారు రవివర్ధన్, బొడ్డు కృష్ణయ్య, నాగటి వెంకటేష్, భట్టు రాంచంద్రయ్య, ఈరపాక నర్సింహ, సుర్వంగ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

బస్ సర్వీస్‌ను పునరుద్ధరించాలని వినతి

మోటకొండూర్ : ఆలేరు – నల్లగొండ బస్సు సర్వీస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ చాడ గ్రామస్తులు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈరగాని శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులు కూరెళ్ల ఉమేష్‌గౌడ్, ఈరగాని పవణ్‌కుమార్, ముద్దసాని బన్నీ, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మోత్కూరు : రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ అన్నారు. ఆదివారం మండలంలోని అనాజిపురం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పాలోజు శేఖరాచారి, నాయకులు డెంకల నరేందర్, మాతంగి వాసు, నర్సిరెడ్డి, బర్రె వెంకన్న, వెంకట్ రెడ్డి, అనంతమ్మ, మమత పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను అడ్డుకునేందుకు కుట్ర

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ బ్రహ్మోత్సవాలను అడ్డుకునేందుకు గ్రామానికి చెందిన కొంత మంది కుట్ర పన్నుతున్నారని ఆలయ ధర్మకర్త మూల రాజు అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆలయ చైర్మన్ పదవి కోసం కావాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మూల వేణుగోపాల్, బైరగాని పుల్లయ్య, బత్తిని ఆనంద్, ఉపేందర్ గౌడ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పీవీ శ్యామ్‌సుందర్ రావుకు సన్మానం

బీబీనగర్: మండల కేంద్రంలో నిర్మిస్తున్న వయోవృద్ధుల సంఘం భవనానికి రూ.2లక్షల విరాళం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు పీవీ శ్యామ్ సుందర్‌రావును ఆదివారం ఆ సంఘం సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సత్యనారాయణగౌడ్, ఎర్ర మనోహర్, ఆగమయ్యగౌడ్, మంగ అశోక్, పొట్ట నవీన్‌కుమార్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

మోత్కూరు : తెలుగు రాష్ట్రాల స్థాయి ఉత్తమ విలేకరి అవార్డు అందుకున్న ఎస్.ఎన్.చారిని ఆదివారం ఇండియన్ రెడ్‌క్రాస్ మోత్కూరు శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, డైరెక్టర్లు కె.ప్రభాకర్‌రెడ్డి, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యనాథ్, మంగేష్, వెంకట్‌రెడ్డి, కె.నాగార్జున్‌రెడ్డి, రామచంద్రు, హైమద్, గుండు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట : అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో మధుసూదన్‌రావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు అమీద్, మధుసూధన్‌రెడ్డి, మధుకర్, ఆలేరు ఇంచార్జ్ అధికారి బాబు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

యాదగిరిగుట్ట: మగ్గం నేస్తున్న కార్మికులకు జియో ట్యాగ్ నంబర్ ఇప్పించాలని కోరుతూ చేనేత కార్మిక సంఘం నాయకులు ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి మెరుగు కిష్టయ్య, కస్తూరి బిక్షపతి, కూరపాటి అంజయ్య, బేతి శ్రీను, మెరుగు అనిల్, ఏలే వీరేశం పాల్గొన్నారు.

బస్వాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించాలి

భువనగిరిటౌన్ : బస్వాపురం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారం బస్వాపురం గ్రామంలో సీపీఐ మహాసభను రాసా లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన కార్యదర్శిగా ముదిగొండ ఠాగూర్, సహాయ కార్యదర్శిగా మునునూరు చంద్రశేఖర్ కమిటీ సభ్యులుగా ముదిగొండ బసవయ్య, ఉడత రాఘవులు, పిట్టల లావణ్య, చిక్క భిక్షపతి, రాసాల పెంటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏషాల అశోక్, ఉడుత రాఘవులు, నోముల ఐలయ్య, నర్సయ్య, మచ్చ వెంకటయ్య, వర్రె ఈదమ్మ ఉన్నారు.

ధ్వజస్తంభ ఏర్పాటుకు విరాళం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని జటంగి బావి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ధ్వజ స్తంభం ఏర్పాటు కోసం బీఆర్ఎస్ పాటిమట్ల గ్రామ మాజీ అధ్యక్షుడు బూడిద ప్రవీణ్ ఆదివారం రూ.60వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ అధ్యక్షుడు పరాల భాస్కర్, జటంగి రవి, గట్టయ్య, దొండ సత్యనారాయణ, మహేందర్, నర్సింహ, జీవన్, ప్రవీణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.